1	Total Income from Operations	609.83	724.31	2,279.22	1,016.39	1,592.59	4,061.53
2	Net Profit / (Loss) for the period (before Exceptional and/or Extraordinary items*)	193.81	262.05	800.44	(31.94)	911.82	1,150.92
3	Net Profit / (Loss) for the period before Tax, (after Exceptional and/or Extraordinary items*)	193.81	262.05	800.44	(31.94)	911.82	1,150.92
4	Tax Expenses						
	a) Current Tax	58.87	79.41	220.52	87.65	242.54	413.69
	b) Prior Period Taxes & MAT Credit Adjustment	-	-	13.87	(102.63)	-	(85.33)
	c) Deferred Tax	(1.24)	(0.58)	(2.42)	(1.67)	(1.73)	(2.22)
	Total tax	**57.62**	**78.82**	**231.97**	**(16.65)**	**240.81**	**326.14**
5	Net Profit / (Loss) for the period after Tax, after Exceptional and/or Extraordinary items*)	136.18	183.23	568.46	(15.29)	671.01	824.78
6	Total Comprehensive income for the period						
	Items that will not reclassified to profit or Loss account						
	Acturial Gains/(losses) on post employment obligations	-	-	-	-	-	-
	Net (Loss)/Gain on Fair Value through OCI(FVTOCI) equity securities	27.12	-	27.12	364.71	-	364.71
	Income Tax on items that wil not reclassified to Profit or Loss	(7.55)	-	(7.55)	80.23	-	80.23
	Total items that will not reclasasified to profit or loss	19.58	-	19.58	444.94	-	444.94
	Total Comprehensive Incomefor the period	155.76	183.23	588.04	429.65	671.06	(1,269.72)
	Minority Interest	-	-	-	(0.87)	(0.05)	(1.42)
	Net Profit/(Loss) after taxes, minotiry interest	155.76	183.23	588.04	430.52	671.06	1,271.15
7	Equity Share Capital	**2,417.66**	**2,417.66**	**2,417.66**	**2,417.66**	**2,417.66**	**2,417.66**
8	Earning per share (Face Value of Rs.10/-each) (for continuing and discontinued operations) (not annualised)						
	1) Basic	0.56	0.76	2.35	(0.06)	2.78	3.42
	2) Diluted	0.56	0.76	2.35	(0.06)	2.78	3.42

Note
a) The above is an extract of the detailed format of Audited financial results for the quarter and year ended 31st March, 2025 filed with the stock exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the quarter ended audited financials results are available on the Stock Exchange website (URL of the filings: www.bseindia.com; www.msei.com) and on the company's website (www.nettlinx.com)

Place : HYDERABAD
Date : 28-05-2025

By order of the Board
For NETTLINX LIMITED
Sd/-
Rohith Loka Reddy
Managing Director
DIN:06464331

NETTLINX

Your Power to Communicate

NETTLINX LIMITED
Registered office: 5-9-22, 3rd Floor, My Home Sarovar Plaza, Secretariat Road, Saifabad, Hyderabad - 500 063 Telangana State. India. Tel :+91-40-23232200 Fax. +91-40-23231610 URL : www.nettlinx.com,
E-mail:secretarial@nettlinx.org **CIN: L67120TG1994PLC016930**

NOTICE OF POSTAL BALLOT

NOTICE is hereby given, in accordance with Section 108 and 110 of the Companies Act, 2013 (the "Act") read with Rules 20 and 22 of the Companies (Management and Administration) Rules, 2014 ("Rules") and other applicable provisions of the Act and Rules, General Circular No. 14/ 2020 dated April 8, 2020, General Circular Nos. 14/2020 dated April 8, 2020, 17/2020 dated April 13, 2020, 20/2020 dated May 5, 2020, 22/2020 dated June 15, 2020, 33/2020 dated September 28, 2020, 39/2020 dated December 31, 2020, 10/2021 dated June 23, 2021, 20/2021 dated December 8, 2021, 3/2022 dated May 5, 2022, 11/2022 dated December 28, 2022 , 09/2023 dated September 25, 2023 and 09/2024 dated September 19, 2024, issued by the Ministry of Corporate Affairs, Government of India (the "MCA Circulars") issued by the Ministry of Corporate Affairs (collectively the "MCA Circulars"), Regulation 44 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ("Listing Regulations") read with SEBI Circular dated May 13, 2022, Circular No. SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/4 dated January 5, 2023 and Circular No. SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167 dated October 7, 2023 and SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2024/133 dated October 3, 2024, Secretarial Standard on General Meetings ("SS-2") issued by the Institute of Company Secretaries of India and other applicable, laws, rules and regulations (including any statutory modification (s) or re-enactment (s) thereof, for the time being in force and as amended from time to time), that the following special business set out below are proposed to be passed the Members of Nettlinx Limited (the "Company"), by the process of postal ballot through electronic means **(remote E-voting)** only.

Sl. No.	Description of Resolution	Type of Resolution
1.	**To Approve Sale of Shares of Sri Venkateswara Green Power Projects Limited, Material Subsidiary of the company**	Special Resolution
2.	**Appointment of Mr. Amarender Reddy Bandaru (Holding DIN:01750325) as an Independent Director of the company**	Special Resolution
3.	**Appointment of Mr. Rohith Loka Reddy (Holding DIN: 06464331) as Managing Director**	Special Resolution

In compliance with the above mentioned provisions and MCA circulars, the electronic copies of Postal Ballot Notice ('Notice') along with the Explanatory Statement has been sent on 28th May, 2025to those Members whose names appeared in the Register of Members / List of Beneficial Owners maintained by the Company/ Depositories respectively as at close of business hours on Friday May 23, 2025, (the 'Cut-off date') and whose e-mail IDs are registered with the Company/Depositories. In accordance with the above-mentioned Circulars, members can vote only through remote e-voting process. Further, pursuant to the aforesaid circulars the requirement of sending physical copies of the Notice, postal ballot forms and pre-paid business reply envelopes has been dispensed with.

Notice will also be available on the Company's website at www.nettlinx.com, websites of the Stock Exchanges i.e. BSE Limited and Metropolitan Stock Exchange of India Limited at www.bseindia.com and www.msei.com respectively, and on Venture Capital and Corporate Investments Pvt. Ltd at www.vccipl.com.

Instructions for remote e-voting:

In compliance with the provisions of sections 108, 110 of the Act read with the Companies (Management and Administration) Rules, 2014, as amended and regulation 44 of Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended, the Company has provided the facility to the Members to exercise their votes electronically through remote e-voting only on the e-voting plat

ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులు పెంచొద్దు

- ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు డీవైఎఫ్ఐ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులను పెంచొద్దని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్ ఇటికాల పురుషోత్తంను బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు ఫీజులు పెంచుకునేందుకు టీఏఎఫ్ఆర్సీ ప్రతిపాదనలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యావ్యాపారమే లక్ష్యంగా కాలేజీలు నడుస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా రూ.లక్షల్లో ఫీజులను పెంచుతూ పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులపై భారం మోపుతున్నాయని తెలిపారు. యాజమాన్యాలు సమర్పించే తప్పుడు ఆడిట్ నివేదికల ఆధారంగా, ఆదాయ, వ్యయాలను సృష్టించి ప్రభుత్వాన్ని, టీఏఎఫ్ఆర్సీని కాలేజీలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. పేరున్న ఇంజినీరింగ్ కాలేజీలన్నీ ఖర్చులు పెరిగాయన్న సాకుతో విద్యావ్యాపారానికి పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. వాటిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలేజీలపై ఉన్నత విద్యామండలి తనిఖీల నివేదికను బయటపెట్టాలని కోరారు. ఫీజుల పెంపుతో విద్యార్థులకు భారం కాకుండా ప్రభుత్వం చూడాలని సూచించారు. యాజమాన్యాలు కోరినట్టు ఫీజులను పెంచితే ప్రభుత్వానికి, విద్యార్థులకు భారంగా మారుతుందని తెలిపారు. చదువు పూర్తయినా ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు ధ్రువపత్రాలను ఇవ్వడం లేదని విమర్శించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ కాలేజీల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జావీద్, నాయకులు రాజు.

కౌమార బాలికలకు వరం... ఇందిరమ్మ అమృతం

'ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం' నినాదంతో కొత్త పథకం

ప్రతి బాలికకూ నెలకు 30 చిక్కీల అందజేత

హెచ్‌బీ టెస్టు ద్వారా రక్తహీనతతో బాధపడే వారి గుర్తింపు

అవసరమున్న వారికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల అందజేత

నేడు కొత్తగూడెంలో పథకాన్ని ప్రారంభించనున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆరోగ్య తెలంగాణ నిర్మాణ లక్ష్యంతో ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ తాజాగా మరో కీలక పథకానికి శ్రీకారం చుట్టింది. మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, "ఇందిరమ్మ అమృతం" పేరుతో 14 నుంచి 18 ఏండ్ల మధ్య వయస్సు గల కౌమార బాలికల రక్తహీనత సమస్యను పరిష్కరించే దిశలో కొత్త పథకం రూపుదిద్దుకుంది. 'ఆడపిల్లలకు శక్తినిద్దాం..ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం' నినాదంతో పథకాన్ని రూపొందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెంలో ఈ పథకాన్ని గురువారం మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ ఇప్పటికే పూర్తి చేశారు.

ఈ పథకం ద్వారా పైలట్ ప్రాజెక్టులో భాగంగా తొలుత భద్రాద్రి కొత్తగూడెం, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అమలు చేయనున్నారు. 50, 269 మంది కౌమార బాలికలకు లబ్ది చేకూరనున్నది. పల్లి, చిరుధాన్యాలతో తయారైన చిక్కీలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా కౌమార బాలికలకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఒక్కో బాలికకు రోజుకు ఒక్కో చిక్కి లెక్కన నెలకు 30 ఇవ్వనున్నారు. ఒక్కో చిక్కిలో సుమారు 600 కేలరీలు, 18-20 గ్రాముల ప్రోటీన్‌లతో పాటు అవసరమైన మైక్రో న్యూట్రియెంట్లు ఉంటాయి. పదిహేను చిక్కిల చొప్పున నెలకు రెండు సార్లు అంగన్వాడీ కేంద్రాల్లో కౌమార బాలికలకు ఇందిరమ్మ అమృతంను అందజేస్తారు.

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం, తెలంగాణలో 64.7 శాతం కౌమార బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని రూపొందించారు. బాలికల ఆరోగ్య స్థితిని అంచనా వేసేందుకు హెచ్‌బీ పరీక్షలు నిర్వహించి ఆరోగ్య శాఖ ద్వారా ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందించనున్నారు. దీంతో పాటు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ- సెర్ప్ సహకారంతో బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేపడతారు. రక్తహీనత తగ్గింపుతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో కౌమార బాలికలకు పోషకాహార చైతన్యం, బాల్య వివాహాలపై అవగాహన, ఆరోగ్యం, పరిశుభ్రతపై మహిళా శిశు సంక్షేమ శాఖ అవగాహన కల్పించనుంది. దీంతోపాటు కౌమార బాలికలకు నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచనుంది.

పైలెట్ ప్రాజెక్టులో లబ్దిపొందనున్న కౌమార బాలికల సంఖ్య

భద్రాద్రి కొత్తగూడెం	- 23,399
కొమ్రం భీం ఆసిఫాబాద్	- 18,230
జయశంకర్ భూపాలపల్లి	- 8,640
మొత్తం లబ్దిదారులు	: 50,269 మంది కౌమార బాలికలు

కౌమార బాలికల ఆరోగ్యం, సంక్షేమం, సంరక్షణకు ముందడుగు : మంత్రి సీతక్క

ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందజేస్తున్నాం. మారుతున్న ఆహార అలవాట్లు, జీవన శైలిలో వస్తున్న మార్పులు, ఇతర ఆరోగ్యకారణాల వలన అనేక మంది మహిళలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన సమయంలో చర్యలు తీసుకోవడం అత్యవసరం. అందుకే కౌమార దశ నుంచే రక్తహీనతను తగ్గించేందుకు 'ఇందిరమ్మ అమృతం' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. ఈ పథకం ద్వారా కౌమార బాలికలకు పోషకాహారం మాత్రమే కాకుండా ఆరోగ్య సంరక్షణ, స్వీయ భద్రత పట్ల అవగాహన పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఈ పథకాన్ని మొదటి దశలో రక్తహీనత శాతం అత్యధికంగా నమోదైన మూడు జిల్లాల్లో అమలు చేస్తున్నాం. ఈ ప్రాజెక్ట్ ద్వారా పొందిన అనుభవాల ఆధారంగా, పథకాన్ని ఇతర జిల్లాలకు కూడా విస్తరిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల ఆరోగ్య పరిరక్షణలో 'ఇందిరమ్మ అమృతం' కీలకంగా నిలవనుంది. అందుకే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగం కావాలని కౌమార బాలికలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

కరీంనగర్ డీఈఓ జనార్ధన్‌రావుపై వేటు

- అభ్యంతరకర వ్యాఖ్యలపై కలెక్టర్ సీరియస్
- విద్యాశాఖకు సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

వివాదాస్పద డీఈఓగా తరచూ వార్తల్లో నిలుస్తున్న జనార్ధన్‌రావుపై ఎట్టకేలకు వేటు పడింది. తొలి నుంచి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటూ నిత్యం ఉపాధ్యాయ వర్గాల్లో కంట్లో నలుసుగా మారిన ఆయనపై సరెండర్ వేటు పడింది. ఇటీవల టీచర్ల కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో 'పంట రాకపోతే మీ ఆవిడ ఉండదురా బాబు, లేచి పోతుంది' అంటూ ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించారు. ఆ వ్యాఖ్యలు మహిళా ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని తీవ్ర విమర్శలు రావడంతో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తక్షణమే స్పందించారు. జనార్ధన్‌రావును విద్యాశాఖకు సరెండర్ చేస్తూ కఠిన చర్యలు తీసుకున్నారు. అయితే, మంగళవారమే ఆయన లాంగ్‌లీవ్‌లోకి వెళ్లిపోగా.. కొత్త డీఈఓ (ఎఫ్ఏసీ)గా డైట్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు కలెక్టర్ అదనపు బాధ్యతలు అప్పగించారు. గతంలోనూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు.

గతంలో సిరిసిల్ల జిల్లాలో ఎఫ్ఏసీ డీఈవోగా బాధ్యతలు నిర్వహించినప్పుడు కూడా.. వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో 'రెండు సంసారాలు చేసేవాడికి బాధ ఏంటో తెలుస్తుంది. మీలో ఎవరైనా రెండు సంసారాలు చేస్తున్నారా?' అంటూ చేసిన వ్యాఖ్యలు సైతం వైరల్ అయ్యాయి. అయితే, చర్యలు తీసుకుంటారని ముందే ఊహించిన జనార్ధన్‌రావు, మంగళవారం ఉదయమే లాంగ్ లీవ్‌లో వెళ్లి, జిల్లా సెక్రోరియల్ ఆఫీసర్ అశోక్‌రెడ్డికి చార్జ్ అప్పగించారు. ఈ చర్యలతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగి నప్పటికీ, జనార్ధన్‌రావు పద్ధతులపై చర్చ మాత్రం కొనసాగుతోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటానికి విద్యాశాఖలో సమగ్ర సంస్క రణలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

లోతైన విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి :ముల్కల కుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు

ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేయాల్సిన డీఈవోనే అనుచిత వ్యాఖ్యలు చేయడం విచారకరం. మొదటి నుంచీ డీఈవో అనుచిత ప్రవర్తన పాలనాపరమైన పొరపాట్లపై ఉన్నతాధికారులకు యుఎస్‌పిసి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయగా.. విచారణ నిర్వహించారు. ప్రస్తుత అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పూర్తిస్థాయి లోతైన విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేస్తున్నాం.

'యువ వికాసం' ఏర్పాట్లు చేయండి

- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాల్లోనూ రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరీ లేఖలు అందచేయాలని చెప్పారు. బుధవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావుతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిలా ఇంచార్జి మంత్రులకు లబ్దిదారుల జాబితా అందించి, వారి అనుమతితో కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. ఐదు లక్షల మంది యువతకు రూ.6,250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ, దాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు మాట్లాడుతూ యూనిట్ల ఎంపిక లబ్దిదారులకు ఆదాయ వనరుగా, ఆర్థికంగా బలపడేలా ఉండాలని సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల పర్యవేక్షణ ఉండాలనీ, బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధితో పాటు రాష్ట్ర జీడీపీలో వారిని భాగస్వామ్యం చేసేలా ప్రణాళికలు ఉండాలని చెప్పారు.

వర్షాలతో జాగ్రత్త...

నైరుతీ రుతుపవనాల రాకతో వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల్లో కురుస్తున్న వర్షాల పట్ల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. విపత్తు నివారణకు సంబంధించిన అన్ని పనిముట్లు, వనరులు, ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఎస్సీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి ఇ శ్రీధర్, బీసీ సంక్షేమశాఖ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

సాహితీవేత్తలకు మంత్రి దామోదర శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ వైతాళికులు సురవరం ప్రతాప్ రెడ్డి జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సాహితీవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మే 28న సురవరం జయంతి సందర్భంగా మంత్రి ఆయన సేవలను స్మరించుకుని ఘన నివాళులర్పించారు. పత్రికా సంపాదకునిగా, పరిశోధకునిగా, పండితునిగా, రచయితగా, ప్రేరకునిగా, క్రియాశీల ఉద్యమకారునిగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనదని మంత్రి గుర్తుచేశారు. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఆంగ్ల భాషలలో నిష్ణాతులైన సురవరం ప్రతాప్ రెడ్డి గోల్కొండ పత్రికకు అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో ఒక అధ్యాయంగా నిలిచారని తెలిపారు.. తెలంగాణలో కవులే లేరనే నిందా వ్యాఖ్యలను సవాలుగా తీసుకుని 354 మంది కవులతో కూడిన గోల్కొండ కవుల సంచిక గ్రంథాన్ని ప్రచురించిన గొప్ప వైతాళికులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సురవరం అని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఉన్న ప్రతిష్ఠాపక తెలుగు విశ్వవిద్యాలయానికి అధికారికంగా సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టి సాహిత్యవేత్తలను గౌరవించుకున్నామని గుర్తుచేశారు.

నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థకు అర్థం ఇదేనా?

(మొదటిపేజీ తరువాయి)

దేశాలకన్నా వెనుకబడి ఉన్నామని స్పష్టమవుతున్నది. దేశం మాత్రమే సంపన్నమవుతోంది తప్పితే ప్రజలు మాత్రం కాదని అర్థమవుతున్నది.

తలసరి ఆదాయంలో భారత్‌కు, జపాన్‌కు మధ్య భారీ వ్యత్యాసం

ఈ ఏడాది ఏప్రిల్ మాసానికి నామినల్ జీడీపీ ఆధారంగా భారత్.. జపాన్‌ను అధిగమించినట్టు ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఈ సంస్థ సమాచారం ప్రకారం.. భారత ఆర్థిక వ్యవస్థ 4.187 ట్రిలియన్ డాలర్లతో నాలుగో స్థానానికి చేరింది. ఐదో స్థానానికి పడిపోయిన జపాన్ ఆర్థిక వ్యవస్థ 4.186 ట్రిలియన్ డాలర్లు. రెండు దేశాల మధ్య వ్యత్యాసం స్వల్పంగానే ఉన్నది. అయితే, ఈ రెండు దేశాల మధ్య ఉన్న తలసరి ఆదాయాల్లో భారీ తేడాలు ఆశ్చర్యం కలిగించక మానవు. జపాన్ తలసరి ఆదాయం 33,900 డాలర్లుగా ఉన్నది. అయితే, ఇది భారత్‌లో మాత్రం 2,880 డాలర్లు మాత్రమే కావటం గమనార్హం. భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినప్పటికీ.. ఇక్కడి ప్రజల ఆదాయాలు పెరగలేదని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు.

అసమానతలు ఆందోళనకరం

భారత్‌లో ధనిక, పేద అసమానతలు ఆందోళనకరంగా ఉన్నాయి. ప్రపంచ అసమానతల నివేదిక(2022) ప్రకారం భారత్‌లో దేశ సంపదలో 40 శాతం కంటే ఎక్కువ టాప్‌లో ఉన్న ఒక్క శాతం మంది సంపన్నుల చేతుల్లోనే ఉన్నది. ఇక అట్టడుగు స్థానంలో ఉన్న 50 శాతం మంది చేతిలో మాత్రం మూడు శాతం సంపద మాత్రమే ఉండటం గమనార్హం. పది శాతం మంది మాత్రమే జాతీయ ఆదాయంలో 57 శాతానికి పైగా సంపాదిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థ ర్యాంకులతో దేశ అభివృద్ధిని కొలవలేమనీ, దేశంలోని సాధారణ పౌరుడి ఆదాయాలు, జీవన ప్రమాణాలు మారినపుడే అసలైన అభివృద్ధికి అర్థమని మేధావులు అంటున్నారు. ధనిక, పేద మధ్య ఉన్న ఈ లోతైన అసమానతల అంతరాన్ని రూపుమాపాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలు గుర్తెరగాలని వారు సూచిస్తున్నారు.

ఆ పదవి నుంచి అలుగు వర్షిణిని తప్పించాలి

- పాఠశాలలకు మెయింటెనెన్స్ డబ్బులు ఇవ్వాలి
- పిల్లలతో పని చేయించటం ఆపేయాలి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిణిని ఆ పదవి నుంచి తప్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె బుధవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆయా హాస్టళ్ల నిర్వహణకు అవసరమైన డబ్బులను పాఠశాలలకివ్వాలని కోరారు. పిల్లలతో పని చేయించటం ఆపేయాలన్నారు. స్వీపర్లు, శానిటేషన్ వర్కర్ల తొలగింపు పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెలా రూ.40 వేలు కేటాయించినట్టు తెలిపారు. ఆ నిధులతో ఒక్కో పాఠశాలలో నలుగురు తాత్కాలిక ఉద్యోగులు టాయిలెట్లు, తరగతి గదులు శుభ్రం చేసేవారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పద్ధతిని తొలగించి తన దళిత వ్యతిరేకత కనబరిచిందని దుయ్యబట్టారు. దీంతో విద్యార్థులే టాయిలెట్లు, గదులు మాత్రమే కాకుండా పాఠశాల హాస్టల్ ఆవరణలోని పనులన్నీ రెగ్యులర్‌గా చేసుకోవాలని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 240 గురుకుల విద్యా సంస్థలలో అసిస్టెంట్ కేర్ టేకర్లను తొలగించి వారు చేసే వార్డెన్ పనులను పిల్లలతో చేయించాలనుకోవడం అన్యాయమన్నారు. ఇప్పటివరకు వార్డెన్లే అన్ని రకాల నిర్వహణలు చూసుకున్నా పిల్లలు కమిటీగా ఏర్పడి క్వాలిటీ చెక్ చేసుకునేవారని చెప్పారు. కానీ ఇకపై పిల్లలే వంటశాల నిర్వహణ, మెస్ పనులు కూడా చేయాల్సి వస్తుందన్నారు. డిగ్నిటీ ఆఫ్ లేబర్ నేర్పడం వేరు, విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయించడం వేరని గుర్తుచేశారు. అసలు మొత్తంగా శానిటేషన్ వర్కర్స్‌ను తొలగించి ఆ పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయించడం నేరమన్నారు. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చదివే పిల్లలు ఏమైనా పోష్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చారా? వెళ్లి కూర్చోగానే టేబుల్‌పైకి ఫుడ్ రాదు అనడం, ఎందుకు ఇలాంటి పనులు చేయరు? చేయాల్సిందే అని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గమని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివక్షల నుంచి తప్పించడానికే కదా ఈ పిల్లలకు సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయించి చదివించేదన్నారు. ఇది డిగ్నిటీ ఆఫ్ లేబర్ నేర్పడం కాదు. కుల వివక్ష, శ్రమ దోపిడీ మాత్రమేనని కవిత పేర్కొన్నారు.గతంలో లాగానే పిల్లలు క్వాలిటీ మాత్రమే తనిఖీ చేసుకునే ఏర్పాటు ఉండాలని కవిత డిమాండ్ చేశారు. అంతే కానీ పిల్లలతో పూర్తిస్థాయి వార్డెన్, శానిటేషన్ వర్కర్స్ చేయించే పని చేయించడం సరి కాదని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకులాలలో కలిపి 1200 మంది ఉద్యోగులను తొలగించడం అన్యాయమని తెలిపారు. ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పడం, మరోవైపు అత్యవసరమైన చోట వారిని తొలగించి ఆ పని భారం విద్యార్థుల మీద ఉంచడాన్ని తప్పుపట్టారు.

తెలంగాణ ప్రభుత్వం
HYDERABAD
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం.ఇఇ/07/డివిజన్-11/రాజేంద్రనగర్/జీహెచ్ఎంసి/2025-26 తేది: 28.05.2025
పని పేరు: రాజేంద్రనగర్ సర్కిల్ 11 జీహెచ్ఎంసిలో లేబర్ మరియు ఈక్విప్‌మెంట్‌తో వర్షాకాల ఎమర్జెన్సీ టీమ్ నియమాకం 07 నెం.ల పనుల కొరకు. అంచనా మొత్తం/ఈసిబి (రూ.లక్షల్లో): 114.90 లక్షలు, డౌన్‌లోడ్ ప్రారంభ తేది & సమయం: 29.05.2025న మ.2.4500గం.ల నుండి. బిడ్డ స్వీకరణకు చివరి తేది& సమయం: 02.06.2025న మ.2.45గం.లవరకు. సంబంధిత ఇఇ/ఎస్ఇపేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రాజేంద్రనగర్, డివిజన్ నెం.11, జీహెచ్ఎంసి, సెల్ నెం.9989930608, ఇమెయిల్ ఐడీ: eec11.ghmc2@gmail.com
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
DIPR R.O.No.2709-PP/CL/ADVT/1/2025-26, Dt:28.05.2025 డివిజన్-11 (రాజేంద్రనగర్), జీహెచ్ఎంసి

తెలంగాణ ప్రభుత్వం
GHMC
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన-పనుల నిర్మాణ
నిట్ నెం.05/ఇఇ-7/(4బి)/సర్కిల్/జీహెచ్ఎంసి/2025-26 తేది: 27.05.2025
పని పేరు: క్ర.సం 1 నుండి 10 వరకు, అంచనా మొత్తం (రూ.లక్షల్లో): 164.30 లక్షలు, బిడ్డ స్వీకరణకు ప్రారంభ తేది/ చివరి తేది& సమయం: డౌన్‌లోడ్ ప్రారంభం: 29.05.2025న మ.2.00గం.ల. బిడ్డ స్వీకరణకు చివరి తేది: 02.06.2025న మ.2.15గం.లకు. సంబంధిత అధికారి పేరు& చిరునామా: శ్రీ జి.ఎకాంబరం, ఇఇ, (ఎఫ్ఏసి), సంతోష్‌నగర్ సర్కిల్-7, చార్మినార్‌జోన్, మస్జిద్ గ్రౌండ్, దారబ్‌జంగ్ కాలనీ, సంతోష్‌నగర్, హైదరాబాద్, ఫోన్‌నెం.7673951166. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender. telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సంతోష్‌నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, జీహెచ్ఎంసి
DIPR R.O.No.2688-PP/CL/ADVT/1/2025-26, Dt:28.05.2025

NETTLINX
Your Power to Communicate
NETTLINX LIMITED
Registered office: 5-9-22, 3rd Floor, My Home Sarovar Plaza, Secretariat Road, Saifabad, Hyderabad - 500 063 Telangana State. India. Tel :+91-40-23232200 Fax. +91-40-23231610 URL : www.nettlinx.com, E-mail:secretarial@nettlinx.org CIN: L67120TG1994PLC016930

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, సెక్షన్ 110 మరియు ఇతర వర్తింపదగిన సెక్షన్స్ ("ది యాక్ట్") దీనితో పాటు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మిని స్ట్రేషన్) రూల్స్, 2014తో చదవదగిన రూల్స్ 20 మరియు వీటితో పాటుగా చదవదగిన నిబంధనలు మరియు రూల్స్, జనరల్ సర్క్యులర్ నెం.14/2020 మరియు తేది.08 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020, తేది.13 ఏప్రిల్, 2020), సర్క్యులర్ నెం.20/2020 తేది:5 మే,2020, 22/2020 తేది.15 జూన్, 2020, 33/2020 తేది.28 సెప్టెంబర్, 2020, 39/2020 తేది.31 డిసెంబర్, 2020, 10/2021 తేది. 23 జూన్, 2021, 20/2021 తేది. 8 డిసెంబర్, 2021, 3/2022 తేది.5 మే, 2022, 11/2022 తేది.28 డిసెంబర్, 2022, 09/ 2023 తేది.25 సెప్టెంబర్, 2023 మరియు 09/2024 తేది.19 సెప్టెంబర్, 2024 సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/4, తేది:5 జనవరి,2023 మరియు సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/PoD-2/CIR/P/2023/167, తేది.7 అక్టోబర్, 2023 మరియు SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2024/133, తేది.3 అక్టోబర్, 2024మరియు దీనితో పాటుగా చదవదగిన పైన పేర్కొన్న సర్క్యులర్స్‌తో పాటుగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (సమిష్టిగా ఎంసిఏ సర్క్యులర్లుగా పేర్కొనబడును)తోజారీచేసిన కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం (ది ఎంసిఏ సర్క్యులర్లు) ద్వారా కొనసాగింపుగా జారీ చేయబడిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబీ"), సెక్రెటేరియల్ స్టాండర్డ్ ఆన్ జనరల్ మీటింగ్స్ ("ఎస్ఎస్-2") దీనితో పాటు చదవదగిన మరియు వర్తింపదగిన చట్టాలు మరియు నిబంధనలు, ఎప్పటికప్పుడు సవరించిన నిబంధనలు (చట్టబద్ధమైన సవరణలు లేదా కాలానుగు